RNI-TELTEL/2017/72695

16 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :193

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## కేంద్ర ప్రభుత్వం ఆ పని చేస్తే..

# నేనే ఢిల్లీకి వస్తా

- పార్లమెంట్‌లో ఆ రెండు బిల్లులు ప్రవేశపెట్టండి.. ప్రధాని మోడీకి కేసీఆర్ లేఖ
- ప్రధాని నరేంద్రమోదీకి తెలంగాణ సీఎం కేసీఆర్ లేఖ
- ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలని లేఖ
- 2014లోనే బీసీ రిజర్వేషన్‌కు తెలంగాణ తీర్మానం చేసిందని వెల్లడి
- ఈ రెండు బిల్లులు తీసుకువచ్చేలా పార్లమెంట్‌లో ఒత్తిడి చేయాలని ఎంపీలకు సూచన

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఈ నెల 18వ తేదీ నుండి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానుండటంతో బీఆర్ఎస్ ఎంపీలకు సీఎం కేసీఆర్ పలు కీలక సూచనలు చేశారు. ఇవాళ ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ రాజ్యసభ, లోక్ సభ ఎంపీలతో కేసీఆర్ భేటీ అయ్యారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయాలు తీసుకుంటే నేనే ఢిల్లీకి వస్తానని ఈ సందర్భంగా కేసీఆర్ ఎంపీలకు తెలిపారు. మహిళ రిజర్వేషన్, బీసీ రిజర్వేషన్ బిల్లులను పార్లమెంట్ స్పెషల్ సెషన్‌లో పెట్టి ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలని సూచించారు. ఈ రెండు అంశాల్లో ప్రతిరోజు పార్లమెంట్‌లో

వివరాలు 2లో..

## కవిత విచారణకు రావాల్సిందే..

# అవసరమైతే టైమ్ ఇస్తాం

**సుప్రీంకోర్టులో కవితకు స్వల్ప ఊరట**

**లిక్కర్ స్కామ్ లో విచారణకు హాజరు కావాలని కవితకు ఈడీ సమన్లు**

**సమన్లను రద్దు చేయాలంటూ సుప్రీంలో కవిత పిటిషన్**

**ఈ నెల 26 వరకు సమన్లను వాయిదా వేయాలని సుప్రీంకోర్టు ఆదేశం**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎమ్మెల్సీ కవిత పిటిషన్ ను సుప్రీంకోర్టు సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో విచారణకు రావా లంటూ ఈడీ ఇచ్చిన నోటీసులపై కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. మహిళను విచారణకు పిలవద్దంటూ తాను వేసిన పిటిషన్ పెండింగ్ లో ఉండగా మళ్లీ ఈడీ నోటీసులెలా ఇస్తుందంటూ కవిత కోర్టులో సవాల్ చేశారు. పిటిషన్ విచారణ సందర్భంగా వాదనలు వినిపించిన ఈడీ.. కావాలంటే మరో 10 రోజుల సమయం ఇస్తామని .. కవిత విచారణకు హాజరుకావాల్సిం దేనని కోర్టుకు తెలిపింది. అయితే మహిళలను ఈడీ ఆఫీసుకు పిలిచి విచారించొద్దని.. గతంలో నళిని చిదంబరానికి వెసులు బాటు కల్పించారని.. అదే తరహాలో కవితకు ఆదేశాలివ్వాలని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో కోర్టు తదుపరి విచారణను సెప్టెంబర్ 26 కు వాయిదా వేసింది. లిక్కర్ స్కాం కేసులో ఈడీ కవితకు సెప్టెంబర్ 14న మరోసారి నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 15న విచారణకు రావాలని ఆదేశించింది. హైదరాబాద్ లోని కవిత ఇంటికి నోటీసులు పంపగా..మెయిల్ ద్వారా మరో సెట్ నోటీసులను జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. కవితనీ ఈడీ అధికారులు ఇప్పటికే మూడు సార్లు విచారించారు. మార్చి 16, 20, 21 తేదీల్లో మూడు సార్లు

## డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ కు

# హైకోర్టులో ఊరట

- టాలీవుడ్ ను షేక్ చేస్తున్న డ్రగ్స్ వ్యవహారం
- కేసుతో తనకు సంబంధం లేదంటూ హైకోర్టులో నవదీప్ పిటిషన్
- నవదీప్ ను అరెస్ట్ చేయొద్దని హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** డ్రగ్స్ వ్యహారం మరోసారి టాలీవుడ్ ను షేక్ చేస్తోంది. ఈ కేసులో హీరో నవదీప్ ఉన్నట్టు వార్తలు వచ్చాయి. కేసులో నవదీప్ ను పోలీసులు ఏ29గా పేర్కొన్నారు. నవదీప్ పేరును సీపీ సీవీ ఆనంద్ ప్రెస్ మీట్ లో బయటపెట్టారు. అయితే సీపీగారు నవదీప్ అనే పేరు మాత్రమే చెప్పారని, యాక్టర్ నవదీప్ అని చెప్పలేదని నవదీప్ స్పందించాడు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పాడు. తాను ఎక్కడకూ పారిపోలేదని, హైదరాబాద్ లోనే ఉన్నానని తెలిపాడు.

వివరాలు 2లో..

## నేడు హైదరాబాద్‌కు

# అమిత్ షా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన ఖరారు అయింది. సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా జరిగే విమోచన దినోత్సవంలో పాల్గొనేందుకు అమిత్ షా రానున్నారు. అయితే ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా ఒక రోజు ముందు గానే హైదరాబాద్ కు చేరుకుంటారు. సెప్టెంబర్ 16న రాత్రి 7:55 గంటలకు అమిత్ షా హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. రాత్రి 8 గంటలకు సీఆర్పీఎఫ్ సెక్టార్ మెస్‌కు చేరుకుంటారు. ఆ రోజు రాత్రి అక్కడే అమిత్ షా బస చేస్తారు. అదే రోజు రాత్రి బీజేపీ నేతలతో సమావేశం అవుతారని తెలుస్తోంది. సెప్టెంబర్ 17వ తేదీ ఉదయం8: 35 నిమిషాలకు పరేడ్ గ్రౌండ్‌కు అమిత్ షా చేరుకుంటారు.

వివరాలు 2లో..

## అనంతనాగ్ లో మూడు రోజులుగా కొనసాగుతున్న ఎన్ కౌంటర్..

# మరో జవాను దుర్మరణం

**డ్రోన్లు, అత్యాధునిక ఆయుధాలతో ఆపరేషన్ ఉద్ధృతం**

**గాయాలతో ప్రాణాలు విడిచిన మరో జవాన్**

**ఈ ఆపరేషన్ లో ఇప్పటికే మొత్తం నలుగురు జవాన్ల మృతి**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జమ్మూ కశ్మీర్లో ఇద్దరు ఆర్మీ, ఓ పోలీసు అధికారిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతూనే ఉంది. అనంతనాగ్ జిల్లాలో మంగళవారం రాత్రి మొదలైన జాయింట్ ఆపరేషన్ ఇప్పటికీ తెరిపిన పడలేదు. ఈ ఎన్ కౌంటర్ లో తొలుత ముగ్గురు అధికారులు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఒకరు కనిపించకుండా పోయారు.

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ వస్తున్నడు..

# ఐదు గ్యారెంటీలు పక్కా..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. 2023, సెప్టెంబర్ 17వ తేదీ ఆదివారం హైదరాబాద్ శివార్లలోని తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్నారు రాహుల్ గాంధీ. 16వ తేదీ మధ్యాహ్నం 12 గంటల 35 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.ఎయిర్ పోర్టు నుంచి సిటీలోని తాజ్ కృష్ణ హొటల్ కు చేరుకుంటారు. అక్కడ సీడబ్ల్యూసీ మీటింగ్ లో పాల్గొంటారు. అనంతరం అక్కడే రాత్రికి బస చేస్తారు. 17వ తేదీ మధ్యాహ్నం తుక్కుగూడలోని కాంగ్రెస్ విజయభేరి

వివరాలు 2లో..

## చంద్రుడిపై నీళ్లు ఉన్నాయి.. వాటిని కరిగిస్తే వరదలే..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చంద్రుడిపై నీటి వనరులున్నా యిన అందరికి తెలుసు. చందమామపై నీళ్లు ఉన్నాయని భారత్ తో పాటు..అనేక దేశాలు పరిశోధనలు జరిపాయి. చంద్రుడిపై నీటి జాడలు ఉన్నాయని తేల్చాయి. కానీ వాతావర ణమే లేని చంద్రుడిపై నీటి వనరులు ఎలా ఏర్పడ్డాయని మాత్రం ఇప్పటి వరకు ఏ శాస్త్రవేత్త వెల్లడించలేకపోయాడు. అయితే చంద్రుడిపై నీటి వనరులు ఎలా ఏర్పడ్డాయన్న రహస్యాన్ని వెల్లడించారు యూనివర్సిటీ ఆఫ్ హవాయి శాస్త్రవేత్తలు. భూ వాతావరణంలోని ఎలక్ట్రాన్స్ వల్లే చంద్రుడిపై నీళ్లు వచ్చాయని పేర్కొన్నారు. భారతదేశం ప్రయోగించిన

వివరాలు 2లో..

## క్రిప్టో కరెన్సీ విషయంలో దేశాలన్నీ

# సమష్టిగా నిర్ణయం తీసుకోవాలి

**ఎవరికి వారు నిర్ణయించుకోవడం మంచిదికాదన్న కేంద్ర మంత్రి**

**జీ20 ఏకగ్రీవంపై సంతోషం వ్యక్తం చేసిన నిర్మలా సీతారామన్**

**వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్ లలో సంస్కరణల అవసరం ఉందని వ్యాఖ్య**

వివరాలు 2లో..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జీ20 సదస్సుకు భారత్ నేతృత్వం వహించడం, తీర్మానంపై ఏకగ్రీవం సాధించడం సంతృప్తిని కలిగించిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా వెల్లడించారు. శుక్రవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర

## 9 కొత్త మెడికల్ కాలేజీలను

# ప్రారంభించిన సీఎం కేసీఆర్

- తెలంగాణలో ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించిన సీఎం కేసీఆర్
- వర్చువల్ విధానంలో కొత్త వైద్య కళాశాలల ప్రారంభం
- అందుబాటులోకి రానున్న 900 మెడికల్ సీట్లు
- వచ్చే ఏడాది మరో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తామన్న సీఎం కేసీఆర్
- తెలంగాణ వైట్ కోట్ డాక్టర్లు దేశానికే కీలకంగా మారతారని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ సీఎం కేసీఆర్ రాష్ట్రం లో 9 కొత్త మెడికల్ కాలేజీలను ప్రగతిభవన్ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగామ జిల్లాల్లో కొత్తగా కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేయగా సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. దేశవైద్యరంగంలో ఇది సరికొత్త చరిత్ర అని సీఎం చెప్పారు. కొత్తగా అడ్మిషన్స్ పొందిన విద్యార్థులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. 85 శాతం లోకల్ విద్యార్థులకే సీట్లు ఇస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఏడాది మరో 8 మెడికల్ కాలేజీలను ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. ఆయా జిల్లాల మంత్రులు,

వివరాలు 2లో..

# అనంతనాగ్ లో మూడు రోజులుగా కొనసాగుతున్న ఎన్ కౌంటర్.. మరో జవాను దుర్మరణం

- మొదటి పేజి తరువాయి

గాయాలతో ఒక జవాను శుక్రవారం మరణించాడు.
కోకెర్ నాగ్ అనే దట్టమైన అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్టు సమాచారం అందుకున్న ఆర్మీ, జమ్మూ కశ్మీర్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. ఆర్మీ కల్నల్ సింగ్, మేజర్ ధ్యాంచెక్ తోపాటు జమ్మూ కశ్మీర్ పోలీస్ శాఖకు చెందిన డీఎస్పీ అధికారి హిమయూన్ భట్ ఉగ్రవాదుల కాల్పులతో తొలుత మరణించారు. దీంతో అప్పటి నుంచి జాయింట్ ఆపరేషన్ ఉధృతంగా కొనసాగుతూనే ఉంది. అత్యాధునిక ఆయుధాలను వినియోగిస్తున్నారు. డ్రోన్లతో బాంబులను విడుస్తున్నారు. దట్టమైన అడవిలో నక్కిన ఉగ్రవాదులను ఏరివేసే లక్ష్యంతో ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం భద్రతా బలగాలు తమ దాడిని మరింత తీవ్రతరం చేశాయి. అక్కడి చుట్టుపక్కల ప్రాంతాలు బాంబుల మోతతో దద్దరిల్లిపోతున్నాయి. మరోవైపు మరణించిన కల్నల్ మన్ ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్ ధ్యాంచెక్ మృతదేహాలను శుక్రవారం ఉదయం పానిపట్ కు తరలించారు. డీఎస్పీ హుమయూన్ భట్ కు బుద్గాంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఉగ్రవాదుల చేతుల్లో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోవడంతో పాకిస్థాన్ కు వ్యతిరేకంగా జమ్మూ పట్టణంలో నిరసన ప్రదర్శనలు జరిగాయి.

# చంద్రుడిపై నీళ్లు ఉన్నాయి.. వాటిని కరిగిస్తే వరదలే..

- మొదటి పేజి తరువాయి

చంద్రయాన్ 1 సేకరించిన డేటా నుంచి ఈ విషయాన్ని గుర్తించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు.

**ఎలా కనుగొన్నారంటే..**

చంద్రయాన్-1 మిషన్‌లోని ఇమేజింగ్ స్పెక్ట్రోమీటర్ అయిన మూన్ మినరాలజీ మ్యాపర్ పరికరం సేకరించిన రిమోట్ సెన్సింగ్ డేటాను అమెరికాలోని మనోవాలో గల యూనివర్సిటీ ఆఫ్ హవాయి శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు. భూ వాతావరణంలో ఉండే ఎలక్ట్రాన్స్.. చందమామపై నీళ్లు ఏర్పడటానికి దోహదం చేశాయని తేల్చారు. చంద్రుడిపై ఉండే శిలలు, ఖనిజాలను విచ్ఛిన్నం చేయడం లేదా కరిగించడం వంటి పర్యావరణ ప్రక్రియలకు ఈ ఎలక్ట్రాన్స్ దోహదం చేసి ఉంటాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.
చందమామపై నీటి వనరులు ఉన్నట్లు ఇప్పటికే అనేక అధ్యయనాలు పేర్కొన్నాయి. ప్రోటాన్ల లాంటి అధిక శక్తి అణువులు ఉండే సౌరగాలి చంద్రుడి ఉపరితలాన్ని బలంగా తాకినప్పుడు అక్కడ నీరు ఏర్పడే అవకాశాలున్నాయని వెల్లడించాయి. అయితే భూఅయస్కాంతావరణం గుండా చంద్రుడు ప్రయాణిస్తున్నప్పుడు సౌరగాలి చంద్రుడిని తాకడం కష్టం. అలాంటి సమయంలో చంద్రుడి ఉపరితల వాతావరణంలో ఎలాంటి మార్పులు ఉంటాయన్న దానిపై తాజాగా యూనివర్సిటీ ఆఫ్ హవాయి శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. అయితే చంద్రయాన్-1 సేకరించిన రిమోట్ సెన్సింగ్ డేటాను పరిశీలిస్తే... భూఅయస్కాంతావరణంలో చంద్రుడు ప్రయాణిస్తున్నప్పుడు కూడా అక్కడ చంద్రుడిపై నీరు ఏర్పడినట్లు తేలిందని శాస్త్రవేత్తలు తెలిపారు. సౌరగాలిలోని ప్రోటాన్లతో సంబంధం లేకుండానే చందమామపై నీరు ఏర్పడే అదనపు మార్గాలున్నాయని తెలిసిందన్నారు.

# మట్టి విగ్రహాలు తీసుకోండి.. ప్రకృతిని ఆరాధించండి.. పెద్దోజు శ్యామ్ సుందర్ చారి,శేశిధర్ చారి...

**శ్రీ విశ్వకర్మ మట్టి వినాయక విగ్రహల తయారీదారులు.. పెద్దోజు శేశిదర్ చారి, శ్యామ్ సుందర్ చారి**





సూర్యపేట జిల్లా కోదాడ పట్టణం లో శ్రీ విశ్వకర్మ మట్టి వినాయక విగ్రహల తయారీ కేంద్రంలో ప్రకృతిని ఆరాధించాలి అనే సదుద్దేశంతో ప్రత్యేకంగా పర్యావరణ పరిరక్షణ లో బాగంగా గత పది సంవత్సరాలుగా విగ్రహాలను తయారు చేస్తున్నారు. మా వద్ద పది అంగుళాల నుంచి 15 అడుగుల ఎత్తు గల విగ్రహాలు లభిస్తున్నాయి. ఎప్పటినుంచో మట్టి విగ్రహాలు చేస్తూ చాలా మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ సోదరులు.
?స్వచ్ఛమైన పుట్ట మట్టి తో తయారు చేస్తున్నామని, నీటిలో కలిపిన నిమిషాలలోనే కరిగిపోవును అని ,ప్లాస్టర్ ఆఫ్ పారిష్ తో చేసినా విగ్రహాలు ప్రకృతి వినాశనానికి దారి తీస్తాయి అని నదులు, కాల్వలు,చెరువులలో కలిసి నీటిలో కరగకుండా అడ్డంకి గా మారుతున్నయని అన్నారు. మాకు మేము జీవితంలో ఉన్నతమైన స్థానం లో నిలుపుతుంది అంటే మేము నేర్చుకున్న కళ అని అంటున్నారు. మేము గతంలో చిన్నతనం నుంచి ఆరు అంగుళాల విగ్రహాలను తయారు చేసి ఉచితంగా అందించాము అని, కాలం మారుతున్న కొద్దీ పర్యావరణ పరిస్థితుల దృష్ట్యా మేము నేర్చుకున్న కళ ని నేడు మేము 15 అడుగుల విగ్రహాలను తయారు చేసే స్థాయికి చేర్చాయి. ఈ విగ్రహల తయారి వల్ల మాకు జీవన ఉపాధినే గాక మంచి పేరు ప్రఖ్యాతలు సమాజానికి మా వంతు కృషి చేస్తున్నమనే భావన మరియు మంచి సంతృప్తిని కలిగిస్తుంది అని వారు తెలియజేసారు. తెలంగాణ ప్రభుత్వం మా లాంటి కళా నైపుణ్యం కలిగిన వారిని గుర్తించి మాకు ప్రోత్సాహం రూపంలో ఎంతో కొంత సహాయ సహకారాలు అందుతాయని ఆశిస్తున్నామని వాళ్ళ అభిప్రాయాన్ని వెలబుచ్చారు. అంతేగాక ప్రకృతి వినాశనానికి దారి తీసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ద్వారా తయారయ్యే విగ్రహాలను నిర్మూలించి, ప్రకృతిని ఆరాధించే విధంగా మట్టి విగ్రహాల ద్వారా చేసే ప్రతిమలను పెట్టేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరుకుంటున్నారు.ఈ నెల 18 వ తేదీన జరిగే వినాయక నవ రాత్రుల ప్రారంభం కాబోతున్నది కావున మట్టి విగ్రహాలు కావలనుకునే వారు మా సెల్ నంబర్ 9553553890,8919556848 సంప్రదించగలరు తెలియచేస్తున్నారు. మా యొక్క విగ్రహాలు కావాలనుకునేవారు కోదాడ పట్టణంలోని రెడ్ చిల్లి రెస్టారెంట్ ఎదురుగా ఉన్నటువంటి అడ్రస్ లో విగ్రహాలు లభించునని వారు తెలియజేశారు.మా వద్ద వినాయకుని ప్రతిమలే గాక అమ్మవారి విగ్రహాలు కూడా లభించును అని తెలియపరిచారు.





# హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన బాదె సురేష్ కుమార్

అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన బాదె సురేష్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు.వీరు 2004 లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సెలెక్ట్ అయ్యారు.సైబరాబాద్ కమిషనరేట్ లో సిటీ ట్రైనింగ్ సెంటర్, గచ్చిబౌలి నందు తోటి సిబ్బంది కి అధికారులకు కంప్యూటర్ నందు శిక్షణ ఇచ్చారు.తర్వాత సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, రాచకొండ కమిషనరేట్,ఎల్బి నగర్ లో స్టేషన్ రైటైర్ గా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం డిపుటేషన్ పై ఏసీబీ, ఖమ్మం రేంజ్ నందు తనదైన శైలి లో బాధ్యతగా విధులు నిర్వర్తించారు.ఇందుకు గాను వారికి 2021 లో సేవా పతక పురస్కారం కూడా లభించింది.ఈ క్రమంలో సురేష్ సేవలు గుర్తించిన ప్రభుత్వం హెడ్ కానిస్టబుల్ గా పదోన్నతి కల్పించి సూర్యాపేట జిల్లా కు కేటాయించడం జరిగింది.ఈ సంద్భంగా శుక్రవారం హెడ్ కానిస్టబుల్ గా పదోన్నతి పొందిన బాదె సురేష్ కుమార్ ని అమీనబాద్ గ్రామ ఉద్యోగ మిత్ర మండలి సభ్యులతోపాటు గ్రామస్తులు అభినందించారు.



# నేడు హైదరాబాద్‌కు అమిత్ షా

- మొదటి పేజి తరువాయి

9 గంటల నుంచి 11 గంటల వరకు జరిగే తెలంగాణ విమోచన ఉత్సవాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆపై పలు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తారు. ఈ వేడుకల అనంతరం 11:15 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ నుంచి బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. 11.50 నిమిషాలకు రెండు రోజుల తెలంగాణ పర్యటన ముగించుకుని అమిత్ షా ఢిల్లీకి పయనమవుతారు.

# డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ కు హైకోర్టులో ఊరట

- మొదటి పేజి తరువాయి

మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ హైకోర్టును నవదీప్ ఆశ్రయించాడు. ఈ కేసుతో తనకు సంబంధం లేదంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరాడు. పిటిషన్ ను విచారించిన హైకోర్టు నవదీప్ కు ఊరటను కల్పించింది. నవదీప్ ను అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించింది.

# 9 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించిన సీఎం కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్యేలు కాలేజీల్లో ఉండి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో పోయినేడాది 8 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన ప్రభుత్వం.. ఈ ఏడాది 9 కాలేజీలను ప్రారంభించింది. ఒక్కో కాలేజీలో వంద సీట్ల చొప్పున 900 ఎంబీబీఎస్ సీట్లు ఈ ఏడాది కొత్తగా అందుబాటులోకి వచ్చాయి.

# కేంద్ర ప్రభుత్వం ఆ పని చేస్తే.. నేనే ఢిల్లీకి వస్తా

- మొదటి పేజి తరువాయి

గళం విప్పాలని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఇక, ఎన్నికలు వేర్వేరు వచ్చినా.. జమిలీ వచ్చినా బీఆర్ఎస్‌దే విజయమని కేసీఆర్ దీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ విజయంపై ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని కేసీఆర్ హాట్ కామెంట్స్ చేశారు.
ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల వేళ సీఎం కేసీఆర్ ప్రధాని మోడీ లేఖ రాశారు. ఈ నెల 18వ తేదీ నుండి ఐదు రోజుల పాటు జరగనున్న పార్లమెంట్ స్పెషల్ సెషన్‌లో మహిళా బిల్లుతో పాటు.. బీసీ రిజర్వేషన్ బిల్లు కూడా ప్రవేశపెట్టాలని కేసీఆర్ లేఖలో కోరారు. మహిళా బిల్లు, బీసీ రిజర్వేషన్ బిల్లులపై 2014లోనే తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసినట్లు ఈ లేఖలో సీఎం కేసీఆర్ మరోసారి గుర్తు చేశారు. కాగా, పార్లమెంట్ స్పెషల్ సెషన్ ప్రారంభానికి ముందే సభలో మహిళా, బీసీ బిల్లులు ప్రవేశపెట్టాలని సీఎం కేసీఆర్ మోడీకి లేఖ రాయడం చర్చనీయాంశం మారింది.
ఇక, ఈ నెల 18వ తేదీ నుండి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు మొదలు కానుండటంతో సీఎం కేసీఆర్ ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలతో భేటీ అయ్యారు. ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలతో సమావేశమైన గులాబీ బాస్.. సభలో అనుసరించాల్సిన వైఖరిపై నేతలకు దిశానిర్దేశం చేశారు. జమిలీ ఎన్నికల బిల్లు, యూసీసీ బిల్లులు సభలో ప్రవేశపెడితే ఎలా స్టాండ్ తీసుకోవాలో బీఆర్ఎస్ ఎంపీలకు కేసీఆర్ సూచనలు చేసినట్లు టాక్. అంతేకాకుండా బీజేపీ వైఫల్యాలను పార్లమెంట్ సాక్షిగా ఎండగట్టడంపైనే నేతలకు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

# క్రిప్టో కరెన్సీ విషయంలో దేశాలన్నీ సమష్టిగా నిర్ణయం తీసుకోవాలి

- మొదటి పేజి తరువాయి

మంత్రి మాట్లాడుతూ.. జీ20 సదస్సులో చాలా అంశాలపై చర్చ జరిగిందని తెలిపారు. క్రిప్టో కరెన్సీ, గ్లోబల్ డెట్ విషయంలో అన్ని దేశాలు సమష్టిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమష్టి నిర్ణయం వల్లే ఆశించిన ఫలితాలు వస్తాయని, ఏ దేశానికి ఆ దేశం తీసుకునే నిర్ణయాల వల్ల ఉపయోగం ఉండదని వివరించారు. అదేవిధంగా ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ తదితర సంస్థల్లో సంస్కరణల అవసరం ఉందని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. జీ20 సదస్సుకు ఇండియా అధ్యక్షత వహించడం, సదస్సును విజయవంతంగా పూర్తి చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ ముందుచూపు చాలా ఉందన్నారు. ప్రధాని మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేసి, ఆయన సలహాలు, సూచనలతో సదస్సును సక్సెస్ చేసుకున్నామని మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు.

# రాహుల్ గాంధీ వస్తున్నడు.. ఐదు గ్యారెంటీలు పక్కా..

- మొదటి పేజి తరువాయి

సభలో పాల్గొంటారు. ఈ సభ కంటే ముఖ్యంగా.. హైదరాబాద్ లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగటం విశేషం. తుక్కుగూడ సభ అనంతరం 17వ తేదీ రాత్రి తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు రాహుల్ గాంధీ.సీడబ్ల్యూసీ మీటింగ్, తుక్కుగూడ సభలో సోనియాగాంధీ కూడా పాల్గొంటున్నారు. ఈ సభలోనే ఐదు గ్యారెంటీలను ప్రకటించనున్నారు.

# కల్లుగీత పారిశ్రామిక సంఘం ఎన్నికలు - గౌని రవి



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామంలో శ్రీ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు విజయవంతంగా జరిగాయి ఈ ఎన్నికలో 18 మంది అభ్యర్థిలు పోటీ చేశారు ఈ ఎన్నికలో గౌడ సంఘం కులస్తులు 109 కుటుంబాల నుండి తొమ్మిది మందిని ఓట్ల లెక్కింపు ద్వారా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన నిజమైన ప్రజానాయకుడు స్వార్థం లేని మనిషి, మంచికి మారు పేరు అయినా మహాజన హృదయ నేత సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల కోసం నిత్యం కృషి చేసే జన హృదయ నేత. రెండోసారి అత్యధిక మెజారిటీతో గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన గౌని రవి ఈ ఎన్నికలో , అలువాల శ్రీకాంత్ ,బుర్రి యాదయ్య, గౌని కాటమరాజు, ముద్దం శేఖర్, రౌతు యాదయ్య, గౌని రాములు, గజ్జ ఆనంద్ , గజ్జ పర్వతాలు,ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు కుర్మేడు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా BRS ప్రభుత్వం



**శుభ తెలంగాణ :** సీఎం కెసిఆర్ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మండల %దీ=ూ% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర అన్నారు.శుక్రవారం రోజున పెద్దవంగర %ఇ% రోడ్డు అంబేద్కర్ దగ్గర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక చొరవతో నూతనంగా ఏర్పడిన పెద్దవంగర మండలానికి 1కోటి 43లక్షల రూపాయలతో %ూఎజ% హాస్పిటల్ మంజూరు ఐనా సందర్భంగా మండల %దీ=ూ% పార్టీ ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ మరియు మంత్రి దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందనీ తెలిపారు.అదేవిధంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 2కోట్ల 25లక్షల రూపాయలతో ఎంపీడీఓ కార్యాలయం మంజూరుకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

త్వరలోనే %జు+ూ% కూలీలకు ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా 8500 లంచ్ బాక్స్ వాటర్ బాటల్లను పంపిణి చేయడం జరుగుతుందనీ తెలిపారు.

అంతేకాకుండా మంత్రి నాయకత్వంలో ప్రతి గడప గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయనీ,రాబోయే ఎన్నికలలో %దీ=ూ% పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, మాజీ %ూవీజ% చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు,మాజీ %ఖీూజూ% వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు %ఢూూజూ% డైరెక్టర్ బానోత్ వెంకన్న,బంధు వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల నాయకులు సలీదండి సుధాకర్, దుంపల సమ్మయ్య,సర్పంచ్లు చింతల భాస్కర్,కేతిరెడ్డి దీపిక, గాజుల శోభ,మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి,రెడ్డబోయిన గంగాధర్,నీలం సోమయ్య, ఆరుట్ల వెంకట్ రెడ్డి,గ్రామ రైతు కోఆర్డినేటర్ %ు%. మల్లికార్జున చారి, %జుఝఎం% డైరెక్టర్ అనపురం రవి, మండల పార్టీ ప్రచార కార్యదర్శి పసులేటి వెంకటరామయ్య,మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కుందూరు వెంకన్న, పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య,మండల రైతు సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ గోపాల్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్,%దీ=ూ% నాయకులు జాటోత్ హేమని, గిరాగాని రవి, మైలపాక యాకయ్య, బానోత్ స్వరన్, బానోత్ ఎల్లోజీ, బానోత్ శ్రీనివాస్, రాయరాపు స్వామి,అంగోత్ శంకర్,గాజుల ప్రసాద్,చిలుక సిద్ధు,ఏడెల్లి ఎల్లప్ప, ఎదునూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు...

# శాంతియుత వాతావరణంలో ఈద్ - ఇ - మిలాద్ - ఉన్ - బీ పండుగ జరుపుకోవాలి...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ** :హయత్ నగర్ బడే మజీద్ లో ఈద్ - ఇ - మిలాద్ - ఉన్ - బీ పండుగ సందర్భంగా ముస్లిం ముస్లిం మత పెద్దలతో హయాత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు అధ్వర్యంలో ఆర్గనైజర్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లడుతూ.. ముస్లింలు జరుపుకునే ఈద్ ఇ మిలాద్ ఉన్ బీ పండుగ, వినాయక నిమజ్జనం ఒకే రోజు రావడంతో ప్రతి ఇంట్లో పండగ వాతావరణానీ జరుపుకోవాలని కోరుతూ అదేవిధంగా ప్రశాంతంగా పండుగ ఎట్లా జరుపుకోవాలి, జులూస్లు ఏమైనా ఉంటే ముందుగా పోలీసు వాళ్లకి తెలియజేస్తే పూర్తి భద్రత ఏర్పాటు చేస్తామని అందరూ ఆహ్లాదకర వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఈ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ముస్లిం సోదరులు జులూస్ టైంలో క్రమశిక్షణగా రోడ్డుకు ఎడమ పక్కనే వాహనాలు నడుపుతూ ఎవరికి ఇబ్బంది కలకుండా సంతోషకరమైన వాతావరణంలో జులూస్ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసిపి భీమ్ రెడ్డి, ముస్లింమత పెద్ద మౌలానా రఫీక్, హయత్ నగర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్మికులు....



**జవహర్ నగర్, సెప్టెంబర్ 15,(శుభ తెలంగాణ)** మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జవహర్ నగర్ కు చెందిన డంపింగ్ యార్డ్ కాంట్రాక్ట్ కార్మికులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇటీవల 65 మంది డంపింగ్ యార్డ్ కాంట్రాక్ట్ కార్మికులు గత రెండు సంవత్సరాల నుండి తమ విధులు నిర్వహిస్తున్న వారిని పర్మినెంట్(రెగ్యులర్)చేయడానికి సహకరించాల్సిందిగా మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన మర్రి రాజశేఖర్ రెడ్డి సదరు( రాంకీ) కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి 65 మంది కాంట్రాక్ట్ కార్మికులును పర్మినెంట్ కార్మికులుగా చేయించారు. అనంతరం కార్మికులు మర్రి రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెఎంసీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, గొడుగు వేణు ముదిరాజ, పల్లపు రవి. బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఓర్సు రాములు, జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, డంపింగ్ వర్కింగ్ యార్డు ప్రెసిడెంట్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నర్సింహా రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరికీ ఎల్లప్పుడూ అందుంటులో ఉంటానని ఏ సమస్య ఉన్న తనను సంప్రదించాలని సూచించారు.తన శాయ శక్తుల అట్టి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

# కుట్టు మిషన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి....



**శామీర్ పేట,సెప్టెంబర్15,(శుభ తెలంగాణ)** తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ఎస్సీ కమ్యూనిటీ హాల్లో 20 మంది శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శుక్రవారం కుట్టు మిషన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 20 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు ఉండాలని మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళల సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.మహిళలకు ఇంట్లోనే ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# బిక్షత చేస్తూ అంగన్వాడి ఉద్యోగుల నిరసన



**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ ఎదుట సమ్మె 5వ రోజు భిక్షాటన చేస్తూ శుక్రవారం నిరసన తెలిపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ చేస్తూ కనీస వేతనం 26,000 చెల్లించాలని వారు మాట్లాడుతూ తమ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఇటీ వల్ల సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు, ఈ ధర్నాలో సిఐటియు మండల అధ్యక్షులు దశరథ్, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

## ప్రారంభించిన సిపి చౌహాన్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నంలో నేటి నుంచి ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ శుక్రవారం ఇబ్రహీంపట్నంలో రాచకొండ కమిషనర్ చౌహాన్, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్ పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ సీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక కంపెనీ లు ఏర్పాటు చేయడానికి కారణం ఏమిటంటే ఎల్లవేళలా ప్రజల భద్రత పట్ల తెలంగాణ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని, ప్రజల ఆస్తులకు కంపెనీలకు మానప్రాణాలను పణంగా పెట్టి కాపు కాస్తున్నారని పోలీస్ శాఖను అభినందించారు.

పట్నంలో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తారని, ప్రమాదాలు, దొంగతనాలు దోపిడీలు,అక్రమ వస్తురవాణా తదితర నేరాలకు అడ్డుకట్ట పడుతుందని తద్వారా ప్రజల జీవన విధానం సజావుగా సాగుతుందని తెలిపారు.ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వ్యవస్థను రాష్ట్రంలో పతిష్టపరిచారని అన్నారు. ఇబ్రహీంపట్నం నుండి పట్టణ ప్రాంతానికి ప్రతిరోజు 60 నుండి 70 వేల మంది తమ అవసరాల కోసం వ్యాపారం,విద్య, వైద్యం, రైతులైతే విత్తనాలు, మందులు కోసం ప్రయాణం చేస్తుంటారని తెలిపారు.అదేవిదంగా ట్రాఫిక్ సమస్యలు పెరగడం వలన,ప్రజల సౌకర్యార్థం నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

# శ్రీరామగిరి గ్రామంలో విషాదం

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వర్రె రామ్మూర్తి %ం/శీ% అర్వపల్లి ప్రమాదవ శత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందగా వారి పార్థివ దేహానికి స్థానిక ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండలముఖ్యనాయకులు గ్రామ ముఖ్య నాయకులు, తదితరులు, ఉన్నారు.

# స్వామి తులాభారం . .



**శుభ తెలంగాణ :** ఇందూర్ ఆశ్రమం పిటాదిపతి..చెన్న మల్లికార్జున స్వామి 47వ జన్మదినోత్సవం మరియు తులభారం కార్యక్రమనికి తన తల్లి గారితో కలిసి పాల్గొన్న రాయికోడ్ మండలం రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షులు కర్చల్ దాదువై పవన్ కుమార్ సౌకరి.లి శుక్రవారం పర్వదినం పురస్కరించుకొని ఇందూర్ గ్రామం చెన్న మల్లికార్జున స్వామి పిటాదిపతి జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్ని ఆశీస్సులు తన తల్లిగారు దాదువై తుల్జమ్మ గారితో కలిసి అందుకున్న రాయికోడ్ మండలం రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షులు దాదువై పవన్ కుమార్.

# మహబూబాబాద్ జిల్లా బీఎస్పీ అధ్యక్షుడి గా ఇస్సంపెల్లి.



ఈసంపెల్లి ఉపేందర్

**శుభ తెలంగాణ :**బిఎస్పీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నెల్లికుదురు మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన ఇస్సంపెల్లి ఉపేందర్, ను నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, తెలిపారు.ఇస్సంపెల్లి ఉపేందర్,గతంలోబీస్పీజిల్లాప్రధానకార్యదర్శిగాబాధ్యతలునిర్వహిస్తుపార్టీనిర్మాణంలోభాగంగాజిల్లాస్థాయిలోపార్టీనిబలోపేతంకోసంచురుకుగాపనిచేస్తున్నందుకుజిల్లాఅధ్యక్షులుగానియమించినట్లుతెలిపారు.ఈసందర్భంగాబిఎస్పీజిల్లాఅధ్యక్షులుఉపేందర్, మాట్లాడుతూ...నామీదనమ్మకంతొనాకుజిల్లాఅధ్యక్షులుగాఅవకాశంకల్పించినబహుజన్ సమాజ్ పార్టీరాష్ట్రఅధ్యక్షులుడాక్టర్,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కినానియమానికిసహాయ,సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ మరియు వివిధ మండలాల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పార్టీ ప్రయోజనాల కోసం,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా వలిగొండ మండల ఎంపీపీ జన్మదిన వేడుకలు

## కృతజ్ఞతలు తెలియజేసిన ఎంపీపీ నూతి రమేష్ రాజు



**శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఎంపీపీ నూతి రమేష్ రాజు 52వ జన్మదిన వేడుకలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్ఎస్ మండల నాయకులు ఆయన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా కేకును కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మే లింగస్వామి, దేగల పాండరి, గరిసే రవి, టిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి..

- అర్ధరాత్రి రెండు ఇండ్ల నిర్మాణం ధ్వంసం..





**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ మండలం ఇనాంగుడా రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 5లో నిర్మాణం చేసుకుంటున్నా శ్రీకాంత్, హుస్సేన్ ల రెండు ఇండ్లను అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 40 మంది వచ్చి ధ్వంసం చేయడం జరిగింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు సుమారు 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. దీనిలో 15 మంది మహిళలు మిగిలిన వారు పోలీసులను చూసి పరారయ్యారు. ఈ సందర్భంగా ఇనాంగుడా ఎంపీటీసీ సిక సాయికుమార్ మాట్లాడుతూ.. శ్రీకాంత్ హుస్సేన్ అను వ్యక్తులు ఇల్లు నిర్మాణం కోసం 600 గజలలో పిల్లర్లు వేసి ఉంచగా కబ్జా చేయడానికి వచ్చిన కొంతమంది బీభత్సం సృష్టించారు అని తెలిపారు. విరంతా బబ్బూరి శ్రీనివాస్ అనే వ్యక్తి పంపిస్తూనే వచ్చామని పోలీసులకు తెలపడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే బాధితులు మాత్రం దీని వెనుక కాంగ్రెస్ ముఖ్య నాయకుల హస్తం ఉందంటూ ఆరోపణలు చేస్తున్నారు. మొత్తం వెంచర్ 12 ఎకరాలలో సుమారు 100 మంది బాధితులు ఉన్నారు అని తెలిపారు. అమాయకులను చూసి పీడించడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఇప్పుడు పట్టుకున్న వారి ఫోన్లు తీసుకొని సమాచారాన్ని రాబట్టి బయటపెట్టాలన్నారు. అనంతరం బాధితురాలు మాట్లాడుతూ.. మేము నల్గొండ వాసుల మండి ఊర్లో ఎకరాల అమ్ముకొని ఇక్కడ గజాలు కొనుక్కొని మాపిల్లల చదువులకు దగ్గరగా ఉంటామని తీసుకున్నాము. మేము మెట్రోపాలిటన్ సిటీలో కొనుకోలేక సిటీ అవుట్ కట్స్ లో కొనుకున్నాము. ఇప్పుడు ఇక్కడ ఇల్లు కట్టుకునే స్థితిలో లేకుండా చేస్తున్నారు. దీనివల్ల మేము చాలా ఇబ్బంది పడుతున్నాము అని అన్నారు. అప్పుడు అమ్ముకుని అదే ఆధిపత్యం కోసం ఈరోజు రావడం ఆమానుషం, ఇలాంటివి ఏమన్నా ఉంటే కోర్టులో చూసుకోవాలి కానీ డబ్బులు పెట్టి కొనుక్కున్న వారి మీద అమానుషం చూపడం మంచి పద్ధతి కాదన్నారు మాతోపాటు సుమారు పది, పదిహేను మందిమీ నల్గొండ నుంచి వలస వచ్చి కొనుకున్నాము మాకు పరిష్కారం చూపమని ప్రజా ప్రతినిధులను, మీడియాను వేడుకుంటున్నాము.

# రండి... కదలండి.... సోనియమ్మ సభకు భారీగా తరలండి....

- మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి
- జన సమీకరణ చేస్తామన్న గ్రామ శాఖల అధ్యక్షులు



**వలిగొండ శుభ తెలంగాణ :**ఈనెల17న తుక్కుగూడ వేదికగా జరిగే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు..
దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, , ముఖ్యమంత్రులు, ఏఐసీసీ ప్రధాన కార్యర్శులు, కేంద్ర మాజీ మంత్రులు, ఇతర సీనియర్లతో కలిపి దాదాపుగా 200 మందికి పైగా ప్రతినిధులు సీడబ్ల్యూసీ సమావేశాలకు హాజరుకానున్నారు.
ఇంత పెద్ద భారీ బహిరంగ సభ ఇప్పుడు తెలంగాణలో జరుగుతుండటంతో రాష్ట్ర పార్టీ నాయకత్వం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది.
పార్టీ అగ్రనాయకత్వం అంతా రాష్ట్రానికి రావడం, కాంగ్రెస్ పార్టీ అత్యున్నతంగా భావించే సీడబ్ల్యూసీ సమావేశాలు తెలంగాణలో నిర్వహిస్తుండటంతో.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతిష్టాత్మకంగానే తీసుకుంటుంది. ఏమాత్రం లోటుపాట్లు లేకుండా పకడ్బందిగా ఏర్పాటు చేస్తున్నారు.వలిగొండ మండలంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు, వలిగొండ మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఈ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాకిటి పద్మ వాకిటి అనంతరెడ్డి, ఎంపీటీసీ సామ రామ్ రెడ్డి, నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, బడుగు సత్యనారాయణ,పల్సం సతీష్, గుండు దానయ్య గౌడ్, వెలిమినేటి సురేష్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి భారీ ర్యాలీకి తరలిన వలిగొండ మండల నాయకులు



**వలిగొండ శుభ తెలంగాణ :**తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ సందర్భంగా పురస్కరించుకొని శుక్రవారం రోజున కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ నుంచి పరకాల వరకు బైక్ పై భారీ ర్యాలీగా వెళుతున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో ని బిజెపి పార్టీ కార్యకర్తలు వెంకటాపురం గ్రామంలోని కొత్త రామచంద్రు ఆధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లి కిషన్ రెడ్డి ర్యాలీతో స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాశం భాస్కర్ రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేశం, బిజెపి కార్యకర్తలు వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కల్లుగీత కార్మికుల మహాధర్నాకు తరలిరావాలి-బెల్లంకొండ వెంకటేశ్వర్లు



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**ఈ నెల 22న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు గీత కార్మికులు నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో రాగిరి కృష్ణయ్య అధ్యక్షతన మహాధర్నా వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది గీత కార్మికులు కాళ్ళు, చేతులు విరగడం, నడుము పడిపోవడం, మృతి చెందిన సంఘటన సైతం ఉన్నాయన్నారు. రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, గీత కార్మికులకు సేఫ్టి మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023-24బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కారించాలని కోరుతూ ఈ నెల 22న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, అంతటి అశోక్, బత్తుల లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మారగొని అశోక్, పల్సం స్వామి, శంకరయ్య, ఉయ్యాల రాములు, మొగుదాల రాములు, మాదగోని లింగయ్య, రాములు లక్ష్మయ్య, వల్లందాస్ సతీష్, నారాయణ, నల్లంకి ఈశ్వరయ్య, బొంగు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

## చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్



**శుభ తెలంగాణ :**ఈనెల 17న హైదరాబాదులో జరిగే సోనియా గాంధీ విజయభేరి బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 17న జరగబోయే సోనియా గాంధీ విజయభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంలో కాంగ్రెస్ శ్రేణులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు పూర్తిస్థాయిలో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ పాల్గొని పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. బిఎల్ఓ లు ఓటర్ లిస్టులోని బోగస్ ఓట్లను గుర్తించి వాటిని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయించాలని అన్నారు. కొద్ది రోజుల్లో జరగబోయే ప్రజా చైతన్య యాత్రకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో చల్లమల్ల కృష్ణారెడ్డి నాయకత్వాన్ని పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీహరి, చీరిక అంజిరెడ్డి, దోర్నాల శ్రీనివాస్, ఏనుగు రవీందర్ రెడ్డి, తీగల చంద్రయ్య, రాచకొండ భార్గవ్, నిమ్మల నాగరాజు, ఢిల్లీ చంద్రకళా రెడ్డి, రామస్వామి శోభా రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోలిగూడెంలో బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న అధ్యక్షుడు కొంతం బుచ్చిరెడ్డి
- మాజీ అధ్యక్షుని మరణానికి ఒక నిమిషం మౌనం పాటించిన బీఆర్ఎస్ నాయకులు



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి సమక్షంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన గ్రామ కమిటీలో అధ్యక్షుడిగా కొంతం బుచ్చిరెడ్డిగా, ఉపాధ్యక్షులుగా మన్నెం వెంకట్ రెడ్డి, కంచి శ్రీను గా, కార్యదర్శిగా కోలన్ వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా పైళ్ల పద్మా రెడ్డి, కోశాధికారిగా కళ్లెం నరసింహారెడ్డి, ఎన్నుకోవడం జరిగింది. దీనికి కార్యవర్గ సభ్యులుగా పైళ్ల యాదిరెడ్డి, సికిలం సుదర్శన్, పడమటి నరసింహారెడ్డి, మన్నెం జోగి రెడ్డి, బలుగూరి మహేందర్ రెడ్డి గా నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొంతం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నా అధ్యక్ష పదవికి సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొంతం ప్రభాకర్ రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొంతం మధుసూదన్ రెడ్డి, పైళ్ళ వెంకట్ రెడ్డి, ఎడమ కొండల్ రెడ్డి ,కొంతం మల్లారెడ్డి, పిన్నింటి మహేందర్ రెడ్డి, కంచి శ్రీధర్, మన్నెం మహిపాల్ రెడ్డి, కోలన్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన అభినవ్ భాస్కర్



**శుభ తెలంగాణ :** కాజిపేట హాజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొని దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న 60వ డివిజన్ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్. ఈ సందర్భంగా భక్తియార్ బియాబాని బియాబాని సూఫీ వద్ద ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ...
ప్రపంచంలోనే మత సామరస్యానికి, సమైక్యతకు మన కాజీపేటలోని హజరత్ సయ్యద్‌షా అఫ్జల్ బియాబానీ దర్గా ప్రసిద్ధి చెందిందని... ప్రపంచంలోనే పేరొందిన ఈ దర్శనీయ స్థలంలో జరిగే ఉత్సవాలకు దేశం నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి ముస్లింలు, పలు ప్రముఖ దర్గాల పీఠాధిపతులు వస్తుంటారని... ఆ పవిత్రమైన ప్రదేశం మన హనుమకొండ నగరంలో ఉండడం మనందరికీ గర్వకారణమని అభినవ్ భాస్కర్ అన్నారు. ఆ బియాబాని ఆశీస్సులు మనందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్ధించినట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ మరియు పలువురు ముస్లిం పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్-2023 సం? ఉత్తమ గ్రామలుగా ఎంపికైన గ్రామలకు అవార్డుల ప్రధానోత్సవం



**శుభ తెలంగాణ ::** శుక్రువారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్-2023 సం? ఉత్తమ గ్రామలుగా ఎంపికైన గ్రామలకు అవార్డుల ప్రధానోత్సవం, జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రేగులరైజ్ ఉత్తర్వుల ప్రధాన కార్యక్రమమునకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.
ఈ సందర్బంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ సుపరిపాలన, స్థానిక సంస్థల సమిష్టి కృషితోనే గ్రామీణాభివృద్ధిలో అద్భుత ఫలితాలు సిద్ధిస్తున్నాయని, సమగ్రాభివృద్ధి సాధ్యమవుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణలోని ప్రతి గ్రామంలో నర్సరీలు, డంపింగ్ యార్డ్ లు, వైకుంఠ ధామాలు, హరితహారం అమలు, పల్లె ప్రకృతి వనాలు, ఇంటింటికి శుద్ధి జలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో సర్పంచులకు మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. గ్రామాలలో పరిశుభ్రత, తడి పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డులకు తరలించాలని అన్నారు. సేకరించిన చెత్తతో వర్మి కొంపోస్ట్ చేసి ఎరువుగా ఉపయోగించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలు కూడా మన రాష్ట్రాని చూసి నేర్చుకుంటున్నాయని అన్నారు. గ్రామాలలో దోమల వలన సీజనల్ వ్యాధులు, డెంగ్యూ జ్వరాలు రాకుండా నిరంతరం పరిశుద్ధ్యం, ఫాగింగ్ చేయించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి వాతావరణములో కాలుష్యము ఏర్పడకుండా చూడాలన్నారు. గ్రామాలలో సర్పంచుల, పంచాయతీ సెక్రటరీల సేవల వలన జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో గ్రామాలు స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ గ్రామలుగా ఎంపిక కాబడుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి గ్రామానికి పంచాయతీ సెక్రటరీని నియమించి పల్లెల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.
ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు. ప్రతి నెల పల్లె ప్రగతిలో నిధులు వస్తున్నందున గ్రామాలలో డ్రైనేజ్, త్రాగునీరు, విద్యుత్, పరిశుద్ధ్యం పనులు నిర్వహించి పల్లెలను అందంగా తీర్చిదిద్దుకుంటున్నామని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఉద్యోగుల ఉన్నతిని ఆశించి జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రేగులరైజ్ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి జిల్లాలో ఉత్తమ గ్రామలుగా ఎంపికైన 14 గ్రామలకు అవార్డుల ప్రధానోత్సవం, 141 జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రేగులరైజ్ ఉత్తర్వులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఈట గణేశ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్, జిల్లా పంచాయతి అధికారి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, సంబంధిత మండల ఎంపిడిఓలు,
ఎంపిఓలు, జెడ్పీటీసీలు, గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఎస్ బి ఎం లు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా చే జారీ చేయడమైనది

## చౌటుప్పల్ చెరువు కట్టకు మరమ్మత్తులు

- బతుకమ్మ ఘాట్ ఏర్పాటు
- త్వరలో పిల్లల ఆటవిడుపుకు పార్కు ఏర్పాటు
- మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్



**చౌటుప్పల్.శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 19వ వార్డు చెరువు కట్టకు మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రెండు కోట్ల నిధులతో శరవేగంగా చెరువు కట్టపైకి ఎక్కడానికి చెరువు కట్ట చుట్టూ సీసీ రోడ్డు, అదేవిధంగా వర్షపు నీరు, డ్రైనేజీ నీరు, జాలు నీరు సాఫీగా వెళ్లడానికి ఓపెన్ సైడ్ డ్రైనేజీ నిర్మించడం జరుగుతుందని చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ బత్తుల శ్రీశైలం గౌడ్ శుక్రవారం తెలిపారు. చెరువు కట్ట ఎక్కడానికి మూడు ప్రదేశాల్లో మెట్ల నిర్మాణం, రానున్న బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా సోదరీమణులు చెరువులోకి బతుకమ్మలను విడవడానికి బతుకమ్మ ఘాట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చెరువు కట్ట పైన ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు ఆటలాడుకోవడానికి చెరువు కట్ట పైన పార్కు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే చెరువు కట్ట పైన సెంట్రల్ మీడియా లైట్లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చొరవతో త్వరితగతిన పూర్తి చేయబడుతుందని, 2016 లో చిన్నగా ఉన్న చెరువు కట్టను పెద్దగా చేసి 2020లో వచ్చిన భీకర వర్షాలకు చౌటుప్పల్ చెరువు కట్ట తెగకుండా లోతట్టు ప్రాంత ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడడం కోసం కట్ట వెడల్పు చేయడం జరిగిందని తెలిపారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి చౌటుప్పల్ చెరువును మినీ ట్యాంకుబండ్ గా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.

## 10 వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**శుభ తెలంగాణ :**అందరూ బాగుండాలి- అందులో మనం ఉండాలి అను సిద్ధాంతాన్ని పాటించడమే సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశయ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్

దేశంలో ,రాష్ట్రంలో, నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకునే వ్యక్తులలో నేనొక్కడిని అని బిక్షపతి యాదవ్ తెలుపుతూ ఈరోజు ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ లో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసి దాదాపు 500 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. సేవ చెయ్యాలనే దృఢ సంకల్పం ఉంటే ప్రతి ఒక్కరు ఏదో ఒక రకంగా సేవ చేయొచ్చునని మేము ఎంచుకున్న మార్గం విద్య ,వైద్య రంగాలలో పేద ప్రజలకు సేవ చేసి వారి మన్నలను పొందాలని, వారి ఆశీస్సులు మాపై ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వినోద్ రావు, నరసింహ చారి, కృష్ణ గౌడ్ ,సందీప్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఎత్తరి రమేష్, సత్యనారాయణ సుధాకర్ ,సురేష్, సైదమ్మ ,అనూష, రాహుల్, రాజు, మొదలగు వారు పాల్గొన్నారు.

## కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత & ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, గడియారం & గొడుగులను పంపిణీ

- చేసిన కేకేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కేకేఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ రాత పుస్తకాలు, గడియారం, గొడుగులతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్బంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు తమ ట్రస్ట్ 2006 నుండి అండగా ఉందన్నారు. పేద విద్యార్థి చదువుకొరకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఈ పుస్తకాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని, జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, రాము గౌడ్, గిరివర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, జనార్దన్ రెడ్డి, శివాజీ రాజా, సతీష్ సాగర్, సరిత, సంధ్య, బాలప్ప, శంకర్ నాయక్, నరసింహ, లక్ష్మి, ఆంజనేయులు, మోహన్ రెడ్డి, నర్సింగ్ రావ్, శ్రీనాథ్, శ్రీకాంత్, ట్రస్ట్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శుభ తెలంగాణ :**మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్ నగర్ లో రూ.40.00 నలభై లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి( యు జి డి) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ మరియు జలమండలి అధికారులు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మరియు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ కి ఒక కిలో మిటర్ (1%ఖఎ%) మేర చొప్పున భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులు మంజూరి అయినవి అని దానిలో భాగంగా ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు

చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. . ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యు జి డి వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగాసంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి మార్గదర్శకం లో మంత్రివర్యులు కేటీఆర్ సహకారం తో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

## మట్టి మనుషులను విప్లవకారులుగా తీర్చిదిద్దిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం- ఎంసిపిఐ (యు)నాయకులు

**శుభ తెలంగాణ :**నాటి వాస్తవిక పరిస్థితులలో ప్రజల విరోచిత పోరాట చరిత్రను వక్రీకరించే ఈ పాలకవర్గ పార్టీలను ప్రభుత్వాలను నాటి పోరాట వారసత్వ చైతన్యంతో తగిన బుద్ధి చెప్పాలని ఎంసిపిఐయు భారీ ర్యాలీ ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న ఆల్విన్ చౌరస్తా లో ర్యాలీ గా వచ్చి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర ఎంసిపిఐ యు పార్టీ మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్అధ్యక్షుతన జరిగింది. ఎంసీపీ ఐ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రజాకార్ల గుండెలను గోరి కట్టి నైజాం సైన్యాలను మట్టికరిపించి గ్రామాలను విముక్తి చేసి, గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసిన ఘనత వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులదన్నారు. దేశంలో స్వాతంత్ర పోరాటం జరుగుతుండగా తెలంగాణ లో నైజాం నవాబు రాక్షస పాలనకు వ్యతిరేకంగా దొర ల పెత్తందారుల దౌర్జన్యాలకు దోపిడీ హత్యాచారాల పీడనకు వ్యతిరేకంగా ఎర్రజెండా పార్టీలు మట్టి మనుషులను విప్లవ వీరులను తయారు చేసిన పోరాటమే వీర తెలంగాణ సాయుధ పోరాటమని అన్నారు. కష్టజీవుల కార్మికులరైతు కూలీల రక్తంతో తడిపి ఏర్పెక్కిన చరిత్ర వీరా తెలంగాణ సాయుధ పోరాటం అని అన్నారు. సెప్టెంబర్ 17ను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్లు తమ రాజకీయ ప్రయోజనాలను అడ్డుపెట్టుకుని అవకాశ వాదాన్ని ప్రదర్శిస్తున్నారు. బిజెపి దాని మత సంస్థలు



పటేల్ సైన్యాల విజయమని విమోచన ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టించే కార్యక్రమానికి పూనుకుంది. టిఆర్ఎస్ ప్రభుత్వం గత రెండు ద ఫా లు అధికారంలో కొనసాగుతూ ఆనాటి ప్రజల చరిత్రను పాఠ్యాంశాలలో కాని, వాస్తవాన్ని ప్రజలకు చెప్పడంలో విఫలం అయి సెప్టెంబర్ 17ను సంవత్సరం పాటు జాతి సమాఖ్య దినంగా జరుపుతున్నామని కార్యక్రమం నిర్వహిస్తుంది. కేంద్ర, రాష్ట్ర పాలక వర్గాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతపరమైన, అవకాశవాద పరమైన విధానాలకు అవలంబించే దానికి ప్రజలు గమనిస్తున్నారు. నాటి వాస్తవిక ప్రజల విరోచిత పోరాట చరిత్ర అని అన్నారు గ్రేటర్ సహాయ కార్యదర్శి టీ అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుకన్య, వి తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ పల్లె మురళి, అంగడి పుష్ప, ఏఐఎఫ్డి డబ్ల్యు మహిళా సంఘ నాయకులు బి విమల, జి శివాని, జి లలిత, అరుణ,పార్టీ డివిజన్ నాయకులు నర్సింగ్ ఇషాక్, శంకర్,శ్రీనివాస్ ఎం వై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ను కలిసిన కుసంగి గొల్ల కురుమ సంఘం ముదిరాజ్ సంఘం నాయకులు





**శుభ తెలంగాణ :**టేక్మాల్ మండలం కుసంగి గ్రామానికి చెందిన కురుమ సంఘం మరియు ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి రేణుక ఎల్లమ్మ గుడి గ్రామంలోని బీరప్ప గుడి నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరారు, వారి విజ్ఞప్తి మన్నించి ఎమ్మెల్యే గారు ఎల్లమ్మ గుడి ముదిరాజ్ సంఘం గారికి 5 లక్షలు బీరప్ప గుడి కురుమ సంఘం వారికి ఐదు లక్షలు నిధులను ఎస్ డి ఎఫ్ నుండి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుసంగి మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లయ్య సాయమొల సాయిలు మాజీ ఉప సర్పంచ్ వెంకయ్య బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు డి లక్ష్మయ్య గ్రామ పెద్దలు తలారి అడివయ్య కుంట సంగయ్య పోల్కం రాజు జోగయ్య శ్రీనివాస్ కుంట తలారి మైపాల్ పిట్ల నర్సింలు కిష్టయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజే 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభం



ప్రగతి భవన్ నుండి వర్చువల్ లో మెడికల్ కాలేజ్ ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**జిల్లాలో పండుగ వాతావరణం కోలాహాలంగా, అట్టహాసంగా ఎన్టీఆర్ స్టేడియం నుండి దివ్యాగార్డెన్ వరకు సాగిన ర్యాలీ. టాపాసులు పేలుస్తూ సంబరాలు .

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైన దినం ఇది. ఒకే సారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం.సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రగతి భవన్ నుంచి వర్చువల్ విధానంలో 9 మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొంటుంటాం. కానీ ఈ కార్యక్రమం చాలా ఆత్మసంతృప్తి కలిగే గొప్ప సన్నివేశం. ఎందుకంటే తెలంగాణలో ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ సంవత్సరంలో దాదాపు 24 వరకు చేరుకున్నాం. గతంలో ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే.. ఇవాళ ఆ సంఖ్య 26కు చేరింది. వచ్చే విద్యా సంవత్సరానికి 8 కాలేజీలు నూతనంగా ప్రారంభం కాబోతున్నాయి. వీటికి కేబినెట్ ఆమోదం కూడా లభించిందని సీఎం కేసీఆర్ తెలిపారు.

శుక్రవారం అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, జడ్పి ఛైర్పర్సన్ విజయలక్ష్మి, జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి తో కలసి ఎన్టీఆర్ స్టేడియం నుండి మెడికల్ కాలేజీ వరకు దాదాపు 4 కిలో మీటర్లు కాలినడకన చేరుకొని పూజ చేసి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ వైద్య, విద్యా రంగ చరిత్రలో అరుదైన ఘట్టం చోటు చేసుకుందని అన్నారు. జిల్లా లో విద్య, వైద్యం ప్రతీ విద్యార్థికి అందాలనే ఉద్దేశం తో మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం జరిగిందని, జిల్లా ప్రజలు ఎంతో అదృష్టవంతులని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. జడ్పి ఛైర్పర్సన్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ని జిల్లా కు తెచ్చిన మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు అయి నిన్న రోజు ప్రారంభించుకోవడం ఆనందం గా ఉందని అన్నారు. ఇక్కడ కూర్చున్న విద్యార్థులలో చాలా మంది 8, 9,10 వ తరగతి, ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులు ఉన్నారని, మీరు కూడా రేపటి రోజున వైద్య విద్యను అభ్యసించడానికి దూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా జిల్లా లోనే చదువుకునే సదుపాయం ఇప్పుడు కల్గిందని అన్నారు. మన జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఒక్కరోజే 9 మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం మన చేతిలో ఉంటే మనమే వర్గీకరణ చేసుకోవచ్చు...

సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్...

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**గత 3 రోజులుగా ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో వర్గీకరణ బిల్లును పెట్టి ఆమోదించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ మునిసిపల్ చౌరస్తా అంబెడ్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని నేడు సందర్శించి సంఘీభావం మద్దతు తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా వర్గీకరణ పోరాటం నడుస్తుందని ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపి గద్దెనెక్కిన తరువాత పట్టించుకోవడం మానేస్తున్నాయని, ఈ అంశన్నీ ఎన్నికల అంశంగా మాత్రమే ఓట్ల కోసం మాత్రమే చూస్తున్నాయని ఎద్దేవాచేశారు. సీపీఐ మాత్రం ఎన్నికల అజెండా గా కాకుండా సామాజిక కోణంలో చూస్తూ మొదటి నుండి ఉద్యమానికి మద్దతు తెలియచేస్తూదని అన్నారు. కావున ఎన్నికల అజెండాగా కాకుండా ప్రజల అజెండాగా మార్చి రాజ్యాధికారం కోసం పోరాటం నిర్వహిస్తే వర్గీకరణ సాదించుకోవచ్చు అన్నారు. మన హక్కులు, లక్ష్యాలు సాదించలంటే లాల్ నిల్ ఐక్యం కావాలని కోరారు. రానున్న రోజుల్లో కూడా తమ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇమామ్,ప్రభాకర్, సంతోష్,ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com